www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | మంగళవారం 31, ఆగస్టు, 2026





# రూ.10 కోట్ల వసూళ్లవెనక ఎమ్మెల్యే పాత్ర

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం :** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కుంభకోణాలకు అడ్డాగా మారిందని కేవలం కలెక్షన్ లకు నిలయంగా ఆ క్యాంప్ ఆఫీస్ నిర్వహణ సాగుతుందని బి ఆర్ ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సిసి ఉద్యోగాలు ఇప్పిస్తానని పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన వ్యవహారంపై విష్పక్షపాతమైన విచారణ జరగాలని ఆదివారం స్థానిక టూరిజం హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగాలు పేరిట ఎమ్మెల్యే సీసీ 10 కోట్ల వరకు వసూళ్లకు పాల్పడడం వెనక ఎమ్మెల్యే పాత్ర పై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఇంత భారీ మొత్తంలో ఎమ్మెల్యే పేరు చెప్పి ధైర్యంగా కోట్లు వసూలు చేసిన వ్యవహారం ఎమ్మెల్యేకు తెలియకుండా జరుగుతుందా..? అంటూ ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అక్రమ వసూళ్లకు, పైరవీలకు అడ్డాగా మారిందని, ఉద్యోగాల పేరుతో అమాయక నిరుద్యోగుల నుంచి ఏకంగా రూ.10 కోట్ల మేర భారీ దోపిడీకి పాల్పడడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు. ఉపయోగపడాల్సిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నేడు దందాలు, ఉద్యోగ కుంభకోణాలకు కేంద్రంగా మారిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి (సీసీ) సుమారు రూ.10 కోట్ల మేర నిరుద్యోగుల నుంచి అక్రమంగా దండుకున్నారని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన యువతను నమ్మించి, వారి భవిష్యత్తును నిలువునా ముంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్యే ప్రమేయంపై తీవ్ర అనుమానాలు

క్యాంప్ కార్యాలయంలో కూర్చుని సీసీ ఇంతటి భారీ కుంభకోణానికి పాల్పడుతుంటే స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండానే ఇదంతా జరిగిందా అని నాయకులు ప్రశ్నించారు. ఈ దోపిడీ వెనుక ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందనే బలమైన అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే అండదండలు చూసుకునే ఆయన సీసీ ఇంత పెద్ద ఎత్తున నిరుద్యోగుల పొట్టకొట్టే ధైర్యం చేశారని మండిపడ్డారు.ఉన్నత స్థాయి విచారణకు డిమాండ్

పేద, నిరుద్యోగ యువతను మోసం చేసిన ఈ రూ.10 కోట్ల కుంభకోణంపై ఉన్నతాధికారులతో పూర్తిస్థాయి నిష్పక్షపాత విచారణ జరిపించాలని వసూళ్లకు పాల్పడిన ప్రధాన నిందితుడైన సీసీతో పాటు సంబంధిత వ్యక్తులందరిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారుఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నిజంగా నిజాయితీపరుడైతే, తన ప్రమేయం లేదని భావిస్తే వెంటనే సీసీపై స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. లేనిపక్షంలో ప్రజల ముందు నైతిక బాధ్యత వహిస్తూ దోషిగా నిలబడకతప్పదన్నారు బాధితుల నుంచి వసూలు చేసిన నగదును పూర్తిగా తిరిగి ఇప్పించే వరకు, దోషులు జైలుకు వెళ్లేంతవరకు బీఆర్ఎస్ పార్టీ బాధితుల పక్షాన నిలబడి రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ మన రామకృష్ణ పాల్గొన్నారు.కాగాఈ ఉద్యోగాల కుంభకోణం వ్యవహారం భద్రాచలం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. నిరుద్యోగుల జీవితాలతో ముడిపడిన ఈ భారీ దోపిడీపై అధికార యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే ఏ విధంగా స్పందిస్తారనేది ప్రస్తుతం సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

**ఆయనకు తెలియకుండా ఇంత భారీ కుంభకోణం జరుగుద్దా..?**

**“తెల్లం”అండతోనే ఈ తతంగమంతా..?**

**మోసాలకు అడ్డాగా క్యాంప్ ఆఫీస్**

**కలెక్షన్లకు కేరాఫ్ అడ్రస్ గా క్యాంపు కార్యాలయం**

**వెంకట్రావ్ లో నిజాయితీ ఉంటే సీసీపై తక్షణమే ఫిర్యాదు చేయాలి**

**ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల ఉసురు పోసుకుంటారా..?**

**నిరుద్యోగులను మోసం చేసిన వ్యవహారంలో నిష్పక్షపాత విచారణ జరగాలి**

**భారీ దోపిడీ వెనక ఉన్న సూత్రధారులను బయటకు లాగాలి**

**బాధితులకు అండగా బి ఆర్ ఎస్**

**న్యాయం జరిగే వరకూ పోరాటం**

**భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్**